కథ

# పరభాగ్యోపజీవి

**—ఎన్. తారక రామారావు**

**కోటేశ్వరరావంటే చాలా మందికి తెలియదు. 'పొట్ట కోటయ్య' అంటే ఇట్టే గుర్తు పట్టవచ్చు. ముతక కోరా పంచె, గుండీలు లేని ముతక పల్నాటి లాల్చీ వేసుకుంటాడు. ఎప్పుడూ కొద్దిగా పెరిగిన గడ్డం. జిడ్డు కారే మొహం, డేగలాంటి చూపులు, నెత్తిన నెరసిన జుత్తు వుండి, కాళ్ళకు ఆకు చెప్పలు లేదా టైరు చెప్పలు ధరించిన శాల్తీయే కోటేశ్వర రావు.**

కోడికూత పట్నంలో అరుదుగా విన్పిస్తుంది. కాబట్టి పాల లారీ వచ్చే వేళకు నిద్ర లేచి ఇటుక పొడి, లేదా పక్కింటి వాళ్ళు మర్చిపోయ వదిలేసిన పళ్ళపొడితో మొహం కడిగేసుకుని, తెలతెలవారు తుండగా సైకిలేసుకుని బయలుదేరడం అతగాడి నిత్యకృత్యం.

సైకిల్ మటుకు తళతళలాడుతుంటుంది. ఎప్పుడూ కొత్త టైర్లతో కళకళలాడుతుంటుంది. డైనమో, బ్రేకులు, ఆయిలింగ్ చేసుకుని మెరిసిపో తుంటాయి. వెరసి సైకిల్ నిత్య పెళ్ళికొడుకులా వుంటుంది. వెనకాల క్యారేజీ మీద గుడ్డ సంచి మాత్రం తప్పకుండా వుండి తీరాలి. అది కోటేశ్వర రావు సైకిలుకి ఆనవాలు.

పాలవాళ్ళు, కూరలమ్మేవాళ్ళు, రోడ్లు వూడ్చే వాళ్ళు..ఇలా అందర్నీ పలకరిస్తూ హైరోడ్డు మీద శంకర్ విలాస్ దగ్గరకి చేరతాడు.

"ఏం యశోదమ్మా..గోంగూర తెమ్మంటివే..వక్క దోసకాయిలుంటే ఇచ్చిపోరాదూ!"

"ఏమయ్యా యాదగిరి! మీకు జీతాలిచ్చారా? ఇచ్చి వుంటార్లే! ఓ పది వుంటే ఇవ్వరాదూ!"

"ఓయి మస్తాన్ సాయిబూ! కోడి గుడ్ల ధర ఎలా వుందీ? చౌకగా వుంటే ఓ డజను ఇవ్వరాదూ! డబ్బులా! ఫస్టు తారీకున ఇస్తాలే!"

ఇలా అయాచితంగా వస్తువులు, సరుకులు అడుక్కోవడం కోటేశ్వర రావు హాబీ.

దిన పత్రిక కొన్నవాడు కనపడితే వాడి వెంటపడి, పేపరంతా చదువుతాడు. ఇంతలో పరిచయస్తులు కనపడితే—

"ఏమోయ్ జగన్నాథం! మీ వాడికి సీటు కావా లటగా! నే చెబుతాలే! ఆనక ఆఫీసుకురా! పద కాఫీ తాగుదాం!"

"డేనియల్! ఎన్నాళ్ళకెన్నాళ్ళకు కనపడ్డావయ్యా! పెళ్ళాం, పిల్లలు కులాసావా! ఏమన్నా ప్రమోషనొ చ్చిందా? పద నీతో కలసి కాఫీ తాగి ఎన్నాళ్ళయిందో!"

ఇంకా ముఖ పరిచయాలున్న వాళ్ళ వెంటబడి, కాఫీ, టిఫిన్ లాగించేసి అవతలవాడు బిల్లు విధిగా చెల్లించేలా చేసి ముందస్తుగా బయటపడి రెండు కారా కిళ్ళీలు, ఓ సిగిరెట్ పెట్టె తీసుకుని—

"చిల్లర లేదోయ్!" అని అనటం కోటేశ్వర రావుకి అలవాటు.

అవతలవాడు కూడా మొహమాటం లేకుండా 'నా దగ్గర డబ్బుల్లేవోయ్' అంటే కోటేశ్వర రావు ఏమీ సంశయించకుండా కిళ్ళీలు, సిగరెట్ పెట్టె వాపసిచ్చేసేవాడు.

'ఆ ప్రాంతంలో అన్ని దుకాణాలు, షాపుల వాళ్ళకీ తెలుసు కోటేశ్వర రావు స్వయంగా డబ్బు లిచ్చి ఏమీ కొనడు, డబ్బిస్తే మాత్రం ఏదైనా కొంటాడని!'

'పిల్లాడికి సీటు'.

'రేషన్ కార్డు'.

'మునిసిపాలిటీలో పర్మిషను'.

'తాలూకా ఆఫీసులో పట్టా'.

'టూటౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు'.

'కోర్టులో జడ్జిమెంటు కాపీ'....ఇలా కోటేశ్వర రావుకి మనిషి దొరకాలే గానీ ప్రతి ఆఫీసులోనూ మిత్రులున్నారు.' 'ఆ పనికి ఎందుకంత దిగులు. నే చేయిస్తా' అని దొరికిన మనిషిని వదలడు.

కోటేశ్వర రావు తనతో పనిబడి వచ్చినవాడిని వదలకుండా బియ్యం, కూరలు, పళ్ళపొడి, సిగరెట్ పెట్టె, కిరసనాయిలు, కాఫీ పొడి..ఇలా ఏదో ఒకటి కొనిపించి గానీ వదలడు.

"సరే! నేనింటికెళ్ళి వస్తా. నువ్వు పదింటికల్లా మా ఆఫీసుకొచ్చెయ్" అని సరుకులు తీసుకుని ఇంటికి వెళ్ళి రెండు చెంబుల నీళ్ళు పోసుకుని నాలుగు మెతుకులు తిని సైకిలెక్కి ఆఫీసుకు చేరతాడు.

ఆఫీసు చేరగానే "ఏమిరా సుబ్బారావ్! నాకోసం ఎవరన్నా వచ్చరా?" అని జవాన్‌ను వాకబు చేసి వచ్చిన వాళ్ళను పలకరించి—

"శర్మ కోసమా! వస్తాడు. ఇవాళ వాళ్ళింట్లో ఏదో వ్రతముందన్నాడు. మధ్యాహ్నం రావొచ్చు. చెప్పండి. శర్మా నేను ఏరా అంటే ఏరా అనుకుంటాం. ఏం పనో చెబితే నేను చేయిస్తా!"

"రాఘవులా! ఊరికెడతానన్నాడే! ఆయనతో పనా! చెప్పండి. రాఘవులూ, నేనూ బంధువులమే!"

"సర్లె రండి! హెడ్ క్లర్కు గారు వస్తూ వస్తూ అదిగో ఆ వుడిపి హోటల్లో టీ త్రాగి గాని రారు. మీరేదన్నా మాట్లాడదల్చుకుంటే రండి! పోదాం! నేను చూపిస్తా సార్‌ని".

ఇలా ఆఫీసు ప్రాంతంలో కనపడ్డ వాళ్ళ వెంట బడి టీ త్రాగి, ఆఫీసులో దూరతాడు కోటేశ్వర రావు.

తన సీట్లో కాగితాలు, ఫైళ్ళు చూసుకుంటూ మొత్తం ఆఫీసుకు ఎవరు వస్తున్నారు? ఎవరు ఏం; మాట్లాడుకుంటున్నారో గమనిస్తూ—

"శర్మా! అరె వచ్చేశావా! మీ ఇంట్లో వ్రతం అని రానంటివిగా! అయిపోయిందా?".

"రాఘవులూ! వూరెళ్ళలేదా? హెడ్ క్లర్కు గారు సెలవటండీ!" అంటూ తన ఉనికిని సమర్ధించు కుంటూ—

"ఓయి అప్పారావూ! ఇతను మా మేనమామ. నీతో పనుండి వచ్చాడు. తప్పకుండా చేయవోయ్"

"రెడ్డీ! ఇతను నాకు వరుసకు కజిన్. చాలా అపదలో వున్నాడు. నువ్వే ఆదుకోవాలి. రెడ్డి చాలా మంచి వాడు. నేను చెబితే కాదనడని చెప్పా! నా పరువు కాపాడు!"

ఇలా తోటి ఉద్యోగులను ప్రాధేయపడడం కోటే శ్వర రావుకు వెన్నతో పెట్టిన విద్య.

"ఏమయ్యా! కోటేశ్వర రావూ! వచ్చిన పార్టీ ఏమో క్రైస్తవుడు. నువ్వేమో హిందువువి గదా! మా చుట్టం అంటావేమిటి? "అని—

"ఏమోయ్ రావ్ అతగాడిది ప్రకాశం జిల్లా కదా! మీకెలా పరిచయం?" అనో ఒక్కోసారి ఎదురు దెబ్బలు తగిలితే కోటేశ్వర రావు పెద్దగా నవ్వేసి,

"అదా నీ సందేహం! మేం ప్రక్క ప్రక్క ఇళ్ళల్లో వుండే వాళ్ళం. కలసి మెలసి చాలా కాలం వున్నాం. అందువల్ల మాకు మతాలు, కులాలు పట్టింపు ల్లేవు. బంధుత్వం కన్నా ఎక్కువగా మామయ్యా, బాబాయి, వదిన..అని పిల్చుకుంటాంతే!" అనీ,

"అది కాదు చౌదరీ! వాళ్ళసలు మా వూరి వాళ్ళే. ప్రస్తుతం వేరే చోట వుంటున్నారు! అంతే! ఎలాగైనా ఈ పని చేసి తీరాలి." అని కోటేశ్వర రావు గోడ కట్టినట్టుగా అబద్ధం చెప్పేవాడు.

ఆఫీసు లోపల వున్నంత సేపూ ఇతరులను ఓ కంట కనిపెడుతూ, ఆఫీసు సహోద్యోగులతో కలసి కాఫీ, టిఫిను లాగించేసి, ఆరోజు దినభత్యం, సంపాదించడం కోటేశ్వర రావు దినచర్య.



తన సీట్లో పని వుంటే మాత్రం కోటేశ్వర రావు పెళ్ళాం చెప్పినా, సాక్షాత్తూ గురువు చెప్పినా డబ్బు తీసుకోంది ఏ పనీ చేయడు. అది అతని నియమం.

"ఏమయ్యా! పాచి పీనుగ లాగా సంపాదిస్తున్నావ్! ఎంత కూడబెట్టావ్!" అని పరిచయస్తులు అడిగితే కోటేశ్వర రావు ఓ కథ చెబుతుంటాడు.

"మా పెద్దక్కయ్య మొగుడు చచ్చి పిల్లలతో వచ్చిపడిందయ్యా! ఇంటికి పెద్ద దిక్కు నేనేగా! వాళ్ళ సంసారం చూడాల్సిన బాధ్యత నాదే కదా!" అంటాడు.

"మా తమ్ముడు జబ్బు పడ్డాడు. వైద్యం కోసం పెళ్ళాం బిడ్డలతో మా ఇంట్లోనే తిష్ట వేశాడు. అబ్బో వైద్యం ఉచితమే గానీ మందులకు వేలు ఖర్చవుతున్నాయి!" అని సన్నాయి నొక్కులు నొక్కుతాడు.

"మా పెద్దాడు ఇంజనీరింగ్ చదవాలని భీష్మం చుక్కూర్చున్నాడయ్యా! వాడి ట్యూషనుకు ఎంత వుతుందనుకున్నారు? నెలకు వేయి రూపాయిలు. మాస్టర్లు బళ్ళల్లో చదువు చెప్పరు. అంతా ట్యూషన్లోనే అనుకో! చదువు కాదు గానీ, డబ్బులు నీళ్ళలా ఖర్చవుతున్నాయి" అంటూ చెప్పుకొస్తాడు.

ఇలా కోటేశ్వర రావు కథలల్లి చెబుతూనే వుంటాడు. ఆఫీసు మూసేదాకా నెంపర్లాడి సంపాదన భద్రంగా దాచుకుని ఇక ఆ రోజుకి ఏవిధమైన గిరాకీ లేదదు, రాదనుకున్నాకనే ఇంటికి ప్రయాణమయ్యేవాడు.

ఏ రోజన్నా అస్సలు గిరాకీ లేకపోతే కోటేశ్వర రావుకి మలేరియా, డబుల్ టైఫాయిడ్, కీళ్ళ నొప్పులు, తామర, దురద వచ్చినంతగా బాధపడిపోయి విసుక్కుని తిట్టుకుంటాడు.

'దానెమ్మ ఏం రోజులొచ్చినయ్యిరా తండ్రీ! ప్రతి వెధవా తెలివి మీరిపోయాడు. ఏ పని కావాలన్నా ఎమ్మెల్యేతో రికమండేషను. అదీ కాకపోతే పిటీషన్లు. ఫలానా వాడు లంచగొండి. ప్రభుత్వాన్ని దోచేస్తున్నాడని. ఛ!ఛ! స్వతంత్రం రావడం కాదు గానీ, పరిపాలన భ్రష్టుపట్టి పోయింది'.

'పైగా ఈ కుర్ర ఆఫీసర్లు! వీళ్ళకు లోకజ్ఞానం బొత్తిగా లేదు. కాగితం రావడం ఆలస్యం! త్వరగా దానికి జవాబు పంపమని వెంటబడతారు. ఛీ!ఛ! ఈ గవర్నమెంట్ ఉద్యోగమంత బాడ్‌కావ్ పని ఇంకోటి లేదనుకో'..ఇలా కోటేశ్వర రావు అప్పుడప్పుడు అంటే సంవత్సరంలో ఓ రోజు విసుక్కోవడం కద్దు. కానీ అలాంటి రోజులు, అతని జీవితంలో బహు అరుదు.

సాయంత్రం మరీ పని లేకపోతే కోటేశ్వర రావు గుళ్ళు దర్శించుకుంటాడు. ఏ గుళ్ళో ఏ రోజు ప్రసాదం ఏమిటో తెలుసుకుని ప్రసాదం వేళకు అక్కడకు చేరి ఎగబడి ప్రసాదం అందుకుని తినడం రావుకి సరదా! ఇలా కుక్క పెత్తనాలు చేసి, కొంపకు చేరేసరికి భార్యా బిడ్డలు అన్నాలు తిని నిద్రకుపక్రమిస్తూ వుండేవాళ్ళు. కోటేశ్వర రావు భార్య కంచంలో అన్నీ పెట్టి వుంచేది. తిని, ఆరుబయట మంచం వేసుకుని ఆరోజు ఆదాయం, రేపు చేయాల్సిన ప్రయత్నాలు నెమరు వేసుకుంటే నిద్ర కళ్ళ మీదకు వచ్చేసేది.

ఎనుబోతు ఎండకు రోసి, రావి చెట్టు క్రిందో, చెరువునీటికో చేరినట్టు కోటేశ్వర రావు నిద్రపోయేవాడు.

అలా నడుస్తున్న జీవిత గమనంలో కోటేశ్వర రావుకి ఎదురు దెబ్బ తగిలింది.

అదేమిటంటే..

కోటేశ్వర రావుతో పనిబడి ఓ మనిషి ఇంటికి కారేసుకొచ్చాడు. కార్లో కోటేశ్వర రావుని ఐదు నక్షత్రాల హోటలుకి తీసుకెళ్ళాడు.

పరిమళ సుగంధ సబ్బు, టర్కీ టవల్ కొనిచ్చాడు. కొత్త పంచె, లాల్చీ కొనిపెట్టాడు. బిర్యానీ తినిపించాడు. విదేశీ సిగరెట్ ప్యాకెట్ ఇప్పించాడు. కారా కిళ్ళీలు పొట్లం కట్టించి ఇచ్చాడు. ఆఫీసుకు కార్లో దింపాడు.

"ఈ పని మీవల్ల జరగాలి. మీ ఋణం వుంచుకోను" అని ఆ పెద్దమనిషి ప్రాధేయపడ్డాడు. అడ్వాన్సుగా ఐదు పచ్చ నోట్లు జేబులో పెట్టాడు కూడా.

కోటేశ్వర రావు తొందర పడలేదు. ఆలోచించి చెబుతానన్నాడు.

ఆలోచించాడు.

వారం రోజులు పెద్ద మనిషి ఆతిథ్యంతోక్రమం తప్పకుండా ఆలోచిస్తూ స్వీకరించి లాభ నష్టాలు బేరీజు వేసుకున్నాడు.

ఓరోజు "నాకేమిస్తారు?" అనడిగాడు.

ఆ పెద్దమనిషి కోరింది చాలా చిన్న కోరిక. అందులో కొంపలంటుకునేందుకు ఆస్కారం ఏమీ లేదు. కానీ, ఎదురుగా వున్నది తిమింగలం. కనుక ఎంత వస్తే అంత లాగాలని కోటేశ్వర రావు ఆలోచన.

పెద్ద మనిషి, సూట్‌కేస్ తెరిచి కోటేశ్వర రావు ముందు పెట్టాడు.

అన్నీ వంద రూపాయిల నోట్ల కట్టలు.

"నేనింత అని చెప్పను. మీరూ అడగొద్దు. మీ ఇష్టం!" అన్నాడు.

కోటేశ్వర రావు నవ్వుకున్నాడు. మనసులో ఆనందపడ్డాడు.

ఆఫ్టరాల్ ఓ ఫైలు తీసుకొచ్చి ఆ పెద్ద మనిషికి చూపించడం. అంతే!

సమయం నిర్ణయమైంది.

ఆరోజు నిజంగా కోటేశ్వర రావు ఊళ్ళో వున్న అందరి దేవుళ్ళకూ మనసారా నమస్కరించాడు.

సాయంత్రం ఆఫీసు ఫైలు పెద్ద కవరులో భద్రంగా పెట్టుకుని సైకిలెక్కి వెళ్ళాడు.

ఐదు నక్షత్రాల హోటల్లో ఆ పెద్ద మనిషీ కోటేశ్వర రావూ కూర్చున్నారు.

విదేశీ మద్యం పుచ్చుకున్నారు. చికెన్, మటన్ తిన్నారు.



## కొత్త పిల్లల మోజులో మనోజ్

ఇప్పటికి ఒకే సినిమాలో నటించి, అది కాస్తా కొండెక్కిపోగానే వేషాల కోసం నిర్మాతల మట్టూ తిరిగే బదులు, 'కరీబ్'లో తనతోపాటు నటించిన విక్కీ చోప్రా అనే కుర్రాడితో (విధు వినోద్ చోప్రా) చెట్టపట్టాలేసుకుని అడ్డమైన తిరుగుళ్ళూ తిరిగింది 'నేహ' అనే పిల్ల. ఈ పిల్ల బిగుతైన ఒళ్ళూ, నునుపైన తొడలూ చూసిన మనోజ్ బాజ్‌పాయ్ లైనేయడం మొదలెట్టేసరికి విక్కీని వదిలేసి మనోజ్ వెంట పడింది నేహ. మొత్తానికి బ్రతకనేర్చిన పిల్లే.



అర్ధరాత్రి దాకా బ్లూ ఫిల్మ్ చూశారు.

ఆ తర్వాత...

కోటేశ్వర రావుకి పక్షవాతం వచ్చింది. నోరు, కుడి చేయి, కాలూ పడిపోయాయి. అరెస్టయ్యాడు. ఉద్యోగంలోంచి డిస్మిస్ చేశారు.

దినపత్రికలలో ధారావాహికంగా ప్రచురించబడ్డ కథనం...

కోటేశ్వర రావు ప్రభుత్వోద్యోగి. అతి ముఖ్యమైన ఫైలు కావాలని పారేశాడు. దానివల్ల ప్రభుత్వానికి లక్షల రూపాయిల్లో నష్టం కాకుండా, ప్రభుత్వం అసెంబ్లీలో ప్రతి రోజూ ప్రతి పక్షాల చేతిలో చావు దెబ్బ తింది. ఆ శాఖ మంత్రి పదవీచ్యుతుడయ్యాడు.

హోటల్ వాళ్ళ కథనం ఏమంటే, ఆ రాత్రి ఆ పెద్ద మనిషి గది ఖాళీ చేసి వెళ్ళి పోయాడు. తిని, త్రాగి ఆదమరచి నిద్రపోతున్న కోటేశ్వర రావు నిద్ర లేచి ఫైలు, పెద్దమనిషి, ఆయన ఇస్తానన్న డబ్బు కనపడక వెర్రిగా కేకేసి, పిచ్చిగా గంగవెర్రులెత్తినట్టయి పడిపోతే ప్రభుత్వాస్పత్రిలో చేర్చారు. డాక్టర్లు పక్షవాతం అని నిర్ధారించి ఇంటికి పంపారు.

## తోడి కోడళ్ళు సరదా!

అనిల్ కపూర్ భార్య సునీత తాను నడుపుతున్న వ్యాయామశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా పెద్ద తోడి కోడలు శ్రీదేవిని పిలిచిందట. సరే! ఈవిడ గారు వెళ్తూ వెళ్తూ కొత్తగా పెళ్ళయ్యి ఆ ఇంట్లో అడుగు పెట్టిన చిన్న తోటికోడలు మహీప్ సంధూని కూడా తీసుకెళ్ళిందట. ఈ ముగ్గుర్నీ చూసిన అందరూ వీళ్ళ అన్యోన్యాన్ని గురించి కథలు కథలుగా చెబుతున్నారు. పాపం శ్రీదేవికి అసలు సవతి పోరానాని అందరూ అప్పుడే మర్చిపోయారన్నమాట.

కోటేశ్వరరావు ఏదో చెప్పాలని ప్రయత్నించేవాడు. చెప్పడానికి నోరు లేదు. పోనీ వ్రాసి చూపిద్దామంటే చేయి పనిచేయదు.

పరిచయం వున్న వాళ్ళని చూస్తే దీనంగా ఏడుస్తాడు. ఏదో చెప్పాలని ప్రయత్నిస్తాడు. అతగాడి రోదన, ఆవేదన అర్థంచేసుకునేంత తీరిక, సహృదయత ఎవరికీ లేదు.

"వెయ్యి రాబందులను తిన్న గద్ద ఓ గాలి వానకు చచ్చింది" అని కొందరు,

"వెధవ! డబ్బు కోసం నానా గడ్డీ కరిచేవాడు. జలగలా వేధించేవాడు. ఏం లాభం? ఎప్పుడన్నా కమ్మగా తినెరగడు. మంచి గుడ్డ కట్టుకుని ఎరగడు" అని మరి కొందరన్నారు.

కోటేశ్వర రావు భార్యా బిడ్డలు సుఖంగా వున్నారు.

కానీ కోటేశ్వర రావు?

అతని దినచర్య మారలేదు. తెల్లారక ముందే పాకుతూ, దేకుతూ శంకర్ విలాస్ దగ్గరకు చేరతాడు. ఆ హోటల్ మెట్ల మీద వచ్చే, పోయే వాళ్ళను చూస్తూ కళ్ళతో దేబిరిస్తూ, ప్రాధేయపడుతూ వుంటాడు.

ఎవరన్నా దయతలిచి ఇస్తే తీసుకుంటాడు. లేదూ సాయంత్రానికి ఇంటికి చేరుకుని అరుగు మీదకు చేరతాడు.

సత్తు బొచ్చెలో అన్నం మూత పెట్టి వుంటుంది. తిన్నాడో, లేదో ఎవ్వరూ పట్టించుకోరు.

కోటేశ్వర రావు భార్య, మహా పతివ్రత. తన మాంగల్యం కాపాడమని దేవుడిని ప్రార్థిస్తుంది. ఆ ప్రార్థన భర్త మీద ప్రేమతో కాదు.

భర్త సంపాదించిన డబ్బు, చీరలు, నగలు అనుభవించడానికి. కోటేశ్వర రావు 'పరభాగ్యోప జీవి'. అతని భార్యా అంతే!